## ఎమ్మెల్యే 'ఆల'ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి



కానాయపల్లిలో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

కొత్తకోట, నవంబర్ 28: ఎమ్మెల్యే ఆలను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీ రావుల చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లో ని కానాయ పల్లిలో ఆలకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కనిమెట్టలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కుమార్తె ఆల ప్రీతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోబీఆ ర్‌ఎస్ నాయ కులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామ న్ గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, సంధ్య, పద్మ, కొండారెడ్డి, రాములుయాదవ్, ఖాజమైనుద్దీన్, తిరుపతయ్యా, రామ్మోహన్‌రెడ్డి, నాగన్నసాగర్, సుదర్శన్‌రెడ్డి, శ్రీని వాసులు, యాదగిరి, భాస్కర్, బాలకృష్ణారెడ్డి, శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఆల మంజుల

దేవరకద్ర/దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 28: సీఎం కేసీఆర్ సహకారంతో నియో జకవర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల సతీమణి మంజుల అన్నారు. మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర పట్టణం, మండలం లోని బలు సుపల్లి, చిన్న చింతకుంట మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్‌ఎస్ మ్యాని ఫెస్టో బడుగు బల హీన వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ఉందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మొదన్నారు. మరో సారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే గ్రామాల్లో ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఆలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రమా దేవి, ముడా డైరెక్టర్ కర్ణం రాజు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయావెంకటేశ్, బీఆ ర్‌ఎస మండల అధ్యక్షుడు జెట్టి నర్సిం హారెడ్డి, నాయకులు, శ్రీకాంత్ యాదవ్, సత్యం సాగర్, బాల రాజు, శివనంద్, భాస్కర్ రెడ్డి,శంకర్, యుగేందర్ రెడ్డి, చాల్మారెడ్డి, సయ్యద్ జక్కి, ఎండీ మజా రొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలే..

- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- లేదంటే ఐదేండ్లు గోస తప్పదు
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- దేవరకద్ర నియోజకవర్గంలో ముమ్మర ప్రచారం



అన్నాసాగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, నవంబర్ 28: కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు తప్పవని.. ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చౌదర్‌పల్లి, హజిల్లా పుల్, లక్ష్మీపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకు ప్రజలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ సమయంలో ఊహించని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బూటకపు హామీలతో రాజకీయపబ్బం గడుపుకొ నేందుకు కుట్రలు చేస్తున్నాయని, ప్రజలు తిపికొట్టాలని పిలుపునిచ్చారు. 55ఏండ్లపాటు కాంగ్రెస్‌కు ప్రజలు అధికారమిస్తే కరువును కట్టబెట్టారు తప్పా తెలంగాణ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో అన్నివ ర్గాల వారికి అమోద యోగ్యంగా ఉందన్నారు. మూడో సారి అధికారంలోకి వస్తే రైతుబంధు రూ. 16వేలు, ఆసరా పింఛన్ పెంపు, మహిళలకు రూ.3వేల జీవనభృతి, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రైతులకు సీఎం కేసీఆర్ రైతు బంధు డబ్బులు ఇచ్చేందుకు కృషి చేస్తుండగా, కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని, ఇలాంటి వారికి అధికారమిస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడం ఖాయమన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, లేదంటే ఐదేండ్లు హరిగోస తప్పదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, సర్పంచులు యుగేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు కొండా శ్రీనివాస్ రెడ్డి, భాస్క ర్, వెంకటయ్య, ప్రభాకర్‌గౌడ్, మన్నెం కొండ, అమరేందర్‌రెడ్డి, రాంరెడ్డి, రామన్‌గౌడ్, రాజు, భగవం త్‌గౌడ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీయే ఆపింది..

భూత్పూర్, నవంబర్ 28: రైతుబంధు డబ్బులను కాంగ్రెస్ పార్టీయే ఆపిందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన స్వగ్రామం అన్నాసాగర్‌లో కుటుంబ సభ్యు లతో కలిసి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గ్రామ బిడ్డగా మీ అందరి ఆశీర్వా దంతో జెడ్పీటీసీగా, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలు పొంది ఇప్పుడు మూడోసారి మీ ముందు కొచ్చా నన్నారు. ఈ సారి కూడా మంచి మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేగా మన గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పరిచానన్నారు. ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీయే అధికారంలోకి వస్తుందన్నారు. వచ్చే నెల 4వతేదీన రైతుల ఖాతాల్లో రైతు బంధు డబ్బులు పడతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుసూద న్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్నాసాగర్‌లో మా ఇంటి ముందు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతూ డ్యాన్స్ చేయడం సిగ్గుచేటని అటువంటి వాళ్లకు ఓటు ద్వారా బుద్ధిచెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీ మణి ఆల మం జుల, తల్లి వరలక్ష్మి, అన్న ఆల శశివర్ధన్‌రెడ్డి, కూతురు ప్రీతిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీకాం త్‌రెడ్డి, రాజారెడ్డి, చెన్నయ్య, వెంకట్రాములు, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

### విజయఢంకా మోగిద్దాం..

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 28 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి దుమ్ములేపాలని, వచ్చేనెల 3న విజయఢంకా మోగిద్దామని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెలే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను నమ్మితే ఉన్న పథకాలు కూడా ఆగిపోయి బతుకులు ఆగమైపోతారన్నారు. నాడు మత, నేడు కుల రాజకీయాలు చేస్తున్నారని, అలాంటి పార్టీలను ప్రోత్సహిస్తే అభివృద్ధి ఆగిపోయి రాష్ట్రం విచ్చిన్నమవుతుందన్నారు. ఎవరి వల్ల మన బతుకులు భాగుప డ్డాయనే విషయాన్ని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి ఆకర్షితులై..

దేవరకద్ర, నవంబర్ 28 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి నియో జకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చౌదర్‌పల్లి, హజిల్లా పుల్, లక్ష్మీపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు కాటం ప్రదీప్ కుమార్‌గౌడ్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తకోటలో..

కొత్తకోట, నవంబర్ 28: మండలంలోని పాలెం గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం సర్పంచ్ రాధమ్మ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో సింగిల్ విండో మాజీ డైరెక్టర్ దాసు, రాములు, కొండన్నతో పాటు వంద మంది ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మైబు, సత్యనారాయణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





దేవరకద్రలో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# ఆలన్నకు హ్యాట్రిక్ విజయం అందిద్దాం

- గ్రామ గ్రామానా బీఆర్‌ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

మూసా పేట(అ డ్డాకుల), నవంబర్ 28 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ భారీ మెజార్టీతో గెలుస్తుందని అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలో ఆయన భారీ ర్యాలీతో ఎమ్మెలే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతగా ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పురు వీధులన్నీ గులాబీమయమయ్యాయి.. బస్టాండ్ ఆవరణలో మహిళలు బొడ్డెమలు , యువకులు, రైతులు నృత్యాలు చేస్తూ ఆలకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రజలంతా ఏకప క్షంగా బీఆర్‌ఎస్‌కు మద్దతూ తెలుపుతూ పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఆశీర్వాదించడం చూస్తే ఓటింగ్‌కు రెండు రోజుల ముందే ఆల గెలుపు ఖాయమయ్యిందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు తదతరులు పాల్గొన్నారు.

### దేవరకద్రలో..

దేవరద్ర, నవంబర్ 28 : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఎంపీపీ రమాదేవి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సిం హారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ నియో జకవ ర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్ కర్ణం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయా వెంకటేశ్ పట్టణ అధ్యక్షుడు బాల రాజు, మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ నాయకులు ఉప్పరి సత్యం సాగర్, శివ నంద్, కుర్వ రాము, రాదకృష్ణ , యుగేందర్ రెడ్డి, చాల్మారెడ్డి, సయ్యద్ జక్కి, బైండ్ల రాములు,బాలరాజు, శాలి ఆంజనేయులు. కుర్వ ఆశన్న,బద్రీ,చంటి తదితరులు ఉన్నారు.

### మూసాపేటలో..

మూసాపేట, నవంబర్ 28: మండల కేంద్రంలో మంగళవారం ఎంపీపీ గూపని కళావతి మహిళలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సంతలో వ్యాపారులు, కొనుగోలు దారులను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ని గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని పోల్కంపల్లి, నిజాల పూర్, కొమిరెడ్డిపల్లి, వేముల, నందిపేట, తుంకినీపూర్, అచ్చాయిపల్లి, సంకలమద్ది, జానంపేట, చక్రా పుల్, స్ఫూర్తితండా, పోల్కంపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో గులాబీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.

### చిన్నచింతకుంటలో..

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), నవంబర్ 28: కౌకుంట్ల, చిన్న చింతకుంట మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలంటూ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మదనాపురంలో..

మదనాపురం, నవంబర్ 28 : దేవరకద్ర నియో జకవర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమని గోవిందహళ్లి సర్పంచ్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ మెనిఫెస్టో వివరిస్తు విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.